10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
ఆదివారం 20 అక్టోబర్ 2024 పేజీలు 8

## రాంచీలో రాహుల్ గాంధీతో భట్టి విక్రమార్క సమావేశం

- ఝార్ఖండ్ కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులుగా భట్టివిక్రమార్క
- రాంచీలో ఉన్న మల్లు భట్టి విక్రమార్క
- రాహుల్ గాంధీ రావడంతో శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించిన భట్టివిక్రమార్క




హైదరాబాద్ పెన్ పవర్:ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క భేటీ అయ్యారు. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడిగా భట్టివిక్రమార్క ఉన్నారు. దీంతో ఆయన ప్రస్తుతం రాంచీలో -3లో

# టకీలా... వ్యాపారం చేస్తోందెలా..?

ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చుపెట్టి.. గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధులుగా తమ వక్రబుద్ధిని బయట పెడుతున్నారు..!ఇలాంటి వాళ్ళకు, వివిధ శాఖల తప్పుడు అధికారులు తోడైతే ఇంకేముంది..! యువతను మాదకద్రవ్యాల వైపు మళ్ళిస్తూ..!పరోక్షంగా వారి జీవితాలను చిన్నాభిన్నం చేసే వ్యాపారాత్మక పబ్ కల్చర్‌ని పూర్తిగా నిర్మూలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.. పబ్‌ల మాటున ప్రజలు ఎన్నో ర్యాలీలు, నిరసనలు తెలిపినా ప్రభుత్వాల చర్యలు తాత్కాలికంగానే ఉంటున్నాయి.. ఏదో ఒకటి రెండు పబ్‌లపై దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్న అధికారులు.. నగర శివారు ప్రాంతాలకు పాకుతున్న పబ్ కల్చర్‌ను అరికట్టక పోగా..! ఎక్సైజ్ శాఖ తప్పుడు అనుమతులు జారీ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ పబ్ కల్చర్ తమ కార్పొరేషన్ పరిధిలో వద్దు బాబోయ్ అంటూ బెంబేలెత్తి పోతున్నారు..20-7-2024 అప్లై చేసి ఫీజు కూడా చెల్లించారు.. 15 రోజుల్లో పరిశీలించి ఆమోదించాలి లేకుంటే రద్దు చేయాలి.. కానీ ఏమి చేయకుండా అండర్ వెరిఫికేషన్ అంటూ మున్సిపల్ అధికారుల సమాధానం విడ్డూరం.. కేవలం ట్రేడ్ లైసెన్స్‌కి దరఖాస్తు చేసుకున్న రసీదుతో తెలంగాణ ఎక్సైజ్ కమిషనర్ నుంచి పబ్ అనుమతులు పొందటం విశేషం..మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 19:

మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్..



### పబ్ ప్రారంభించిన భవనానికి.. శాఖల సమన్వయంతో సహకారం..

మేడ్చల్ జిల్లా బాచుపల్లి సర్వే నెంబర్ 57, బాచుపల్లి పిస్తా హౌస్ పక్కనే రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మించడంమే కాక.. పబ్ కల్చర్‌ను ప్రోత్సహించే విధంగా వివిధ శాఖల అధికారులు అక్రమార్కునికి సహకరిస్తున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు.. ఒక పూర్తయిన నిర్మాణానికి ముందుగా "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" (ఎన్‌వోసి) తీసుకోవాలి.. ఇవేమీ లేకుండా సంబంధిత భవనంలో ఎలాంటి లావాదేవీలు, క్రయవిక్రయాలు జరుపకూడదు.. ముఖ్యంగా నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా వ్యవహరించ కూడదు.. ఈ విషయం తెలిసిన మున్సిపల్ అధికారులు అమ్ముడు పోతున్నారు.. అదేంటో స్థానికుల ఆరోపణలను పరిశీలిద్దాం..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో "ఇంటి అనుమతులు" తీసుకున్న నిర్మాణ దారుడు.. కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాడు.. నిజాయితీ గల మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి కానీ అలా జరగలేదు.. ఆతర్వాత పబ్ ప్రారంభించిన అప్పుడైనా హెచ్చరించాలి అదీ జరగలేదు.. 20-07-2024న సదరు అక్రమ నిర్మాణ దారుడు ట్రేడ్ లైసెన్స్‌కి చేసుకున్న దరఖాస్తును తిరస్కరించ కుండా..! వెరిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తూ మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నారు.. దీంతో సదరు పబ్ నిర్వాకుడు దరఖాస్తు చేసుకున్న రసీదుతో ఆబ్కారీ శాఖ నుండి అనుమతి పొందడం కొసమెరుపు.

### భవనానికి అనుమతులు రెసిడెన్షియల్.. నిర్మాణం మాత్రం కమర్షియల్..

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పబ్ కల్చర్ నేటికీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనుమతి నిల్..
- హెచ్‌ఎండిఏ నుండి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేదు..
- పబ్‌కి మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ లేదు..
- అయినా బాచుపల్లిలో "టకీలా పబ్‌కి" పర్మిషన్ ఇచ్చిన ఎక్సైజ్ కమిషనర్..
- మత్తు పదార్థాలు డ్రగ్‌కి నిలయాలైన పబ్ కల్చర్.. ఇప్పుడు కుత్బుల్లాపూర్ బాచుపల్లిలో..
- చెడు వ్యసనాలను ప్రేరేపించే పబ్ కల్చర్ మా కార్పొరేషన్‌లో వద్దంటూ రద్దుకు డిమాండ్..
- విద్యార్థులే టార్గెట్‌గా చెడు వ్యసనాలను బానిసలుగా మార్చేందుకు స్కెచ్..
- సరైన అనుమతుల్లేని "టకీలా పబ్" సీజ్ చేయాలి: ఆకుల సతీష్ ఫిర్యాదు..

-2లో




తప్పుడు భవనంలో.. పబ్ కల్చర్.. బాచుపల్లిలో

## గ్రూప్-1 విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించకండి

### పోలీసులకు రేవంత్ రెడ్డి సూచన

- విద్యార్థులు కూడా ఆందోళన విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి
- పరీక్షలు తరుచూ వాయిదా వేస్తే విద్యార్థులు నష్టపోతారన్న సీఎం
- కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్న ముఖ్యమంత్రి

-3లో




## అక్టోబర్ నెలాఖరులో ఇందిరమ్మ ఇళ్లు



హైదరాబాద్ పెన్ పవర్:ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ నెలాఖరులోగా ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 ఇళ్ల నుంచి 4 వేల ఇళ్ల వరకు ఇస్తామన్నారు. గోషామహల్ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. రానున్న నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పింకు చొక్కాలు, మూడు రంగుల జెండాతో సంబంధం లేకుండా -3లో

# టకీలా.. వ్యాపారం చేస్తోందెలా..?



Akula Satish,
Qutbullapur assembly
#9912345194

RECEIVED
Date : 19/10/24
Signature of Receipt Clerk
Nizampet Municipal Corporation

19-10-2024

To,

The Commissioner,

Nizampet Municipal Corporation.

Subject: sy no :57, ప్లాట్ నెంబర్ 61/P, హెచ్ఎండిఏ రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతుల్లో NOC పొందకుండా కమర్షియల్ (Ta Qila PUB) ఏర్పాటు చేయడంపై తక్షణమే బిల్డింగ్స్ సీజ్ చేయాలని, ఎన్వోసీ మంజూరు చేయకుండా హెచ్ఎండి అనుమతులు రద్దు చేయాలని.(019474/MED/R1/U6/HMDA/23012019)

Respected sir...

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వే నెంబర్57, ప్లాట్ నెంబర్ 61/P, బాచుపల్లి మెయిన్ రోడ్డు నందు హెచ్ఎండిఏ (019474/MED/R1/U6/HMDA/23012019) తో G+5 అంతస్తుల రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని, పూర్తిగా కమర్షియల్ నిర్మాణం చేయడమే కాకుండా చట్ట విరుద్ధంగా బిల్డింగ్ ఎన్వోసీ పొందకుండానే రెస్టారెంట్ మరియు పబ్ నిర్మాణం చేయడమే కాకుండా నిబంధనలకు ప్రకారం అనుమతులు పొందకుండానే ప్రారంభించి నడిపిస్తున్నారు. ఏదైతే రెసిడెన్షియల్ బిల్డింగ్లో నివాసానికి మాత్రమే హెచ్ఎండిఏ అనుమతులు పొందిన ప్లాన్ ప్రకారమే నిర్మించాలి, అలా నిర్మించకుండా కమర్షియల్ అవసరం కోసం అక్రమంగా నిర్మించడమే కాకుండా, ఎన్ఓసి పొందకుండానే బిల్డింగులు కమర్షియల్ వ్యాపారానికి లీజుకి ఇవ్వడం. అదేవిధంగా బర్&రెస్టారెంట్ మరియు పబ్ ఏర్పాటు చేయాలంటే కమర్షియల్ బిల్డింగ్ ప్లాన్ మరియు చుట్టుపక్కల స్కూల్ మందిరాల దూరం మరియు మరియు బ్లూ ప్రింట్ మరియు బిల్డింగ్ ఎన్వోసీ అన్ని సర్టిఫికెట్లు ఉంటే మాత్రమే పబ్బుకు అనుమతి ఉంటుంది. ఈ విధంగా రెసిడెన్షియల్ లో కమర్షియల్ నిర్మాణం మరియు కమర్షియల్ వ్యాపారం కోసం ఎన్ఓసి పొందకుండానే బార్ అండ్ రెస్టారెంట్ మరియు పబ్ నిర్వహణ కోసం లీజుకివ్వడమే కాకుండా, నిబంధనలు ప్రకారం అనుమతులు తీసుకోకుండానే pub ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న ఈ బిల్డింగును తక్షణమే సీజ్ చేయాలని, అదేవిధంగా హెచ్ఎండిఏ అనుమతులను నిబంధనకు విరుద్ధంగా నిర్మించి& ఎన్ఓసి పొందకుండా ప్రారంభించి, వ్యాపారం నిర్వహిస్తున్నారు. కాబట్టి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూనే, సమాజం చెడు మార్గంలో పట్టించే పబ్బు కల్చర్ వల్ల గ్రామీణ వాతావరణం కలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ లో దీని ఏర్పాటు వల్ల చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాలు/ డ్రగ్ కి బానిసలయ్యే అవకాశం కలదు. అంతేకాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాల్సిన కొందరు ప్రజాప్రతినిధులు అనుమతులు లేని ఈ pub ప్రారంభించడం బాధాకరం.ఈ విధంగా సమాజాన్ని పెడతోవన పట్టించే రెసిడెన్షియల్ భవన నిర్మాణంలో కమర్షియల్ వ్యాపార కార్యక్రమాలు కాకుండా అనుమతులు లేకుండా& ఎన్ఓసి పొందకుండా బార్ అండ్ రెస్టారెంట్ &పబ్ ఏర్పాటు నిర్మాణపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మా యొక్క మనవి.

*హెచ్ఎండిఏ నుంచి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని ఎలాంటి ఎన్వోసీలు అనుమతులు పొందకుండానే, అక్రమంగా పబ్ (Ta Qila) ఏర్పాటును రద్దు చేయడం కాకుండా, భవనాన్ని సీజ్ చేసి, అనుమతులు రద్దు చేయాలి.

*సమాజాన్ని తప్పుదారి పట్టించే, చెడు వ్యసనాలు/ డ్రగ్ మత్తుపదార్థాలకు నిలయమైన పబ్ కల్చర్ గ్రామీణ వాతావరణం నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలి.

*మున్సిపల్ /హెచ్ఎండిఏ/ ఫైర్/పోలీసు వ్యవస్థ నుండి సరైన అనుమతులు పొందకుండా, అక్రమ నిర్మాణం మరియు సరైన ఎన్ఓసి పొందకుండానే పబ్బు ఏర్పాటు నిర్వహణదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోండి.

*నిబంధన విరుద్ధంగా నిర్మించడమే కాకుండా, బిల్డింగ్ ఎన్ఓసి పొందకుండానే రెసిడెన్షియల్ కమర్షియల్ అవసరాలకు లీజుకి ఇవ్వడం పై భవన నిర్మాణదారులపై కేసు నమోదు చేయండి.

(A. Sathish)

ఫిర్యాదు కాపీ



eMunicipal Telangana
COMMISSIONER AND DIRECTOR OF MUNICIPAL ADMINISTRATION (CDMA)

GOVERNAMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
NIZAMPET MUNICIPAL CORPORATION ,MEDCHAL MALKAJGIRI DISTRICT.

S.No. 9000237569 Date.19-10-2024

CERTIFICATE OF NEW TRADE LICENSE

In exercise of the powers conferred on Municipal Commissioner and on receipt of application through online along with self-certification by the applicant, the Trade License is hereby granted under sections 58 and 158 of Telangana Municipalities Act, 2019 and rules issued under The Telangana Municipalities Trade License (Regulation of Issue and Renewal) Rules, 2020 issued under G.O.Ms.No.147 MA., dt.22.9.2020, to establish/run the following Trade/Organization/Firm/Agency/Industry etc subject to the terms and conditions laid down and restrictions imposed by the issuing authority from time to time as follows:

| | | | |
|---|---|---|---|
| Name of the applicant | VATTIKUTI NAGESWARA RAO | Trade Identification No | TG_TL_2024_1266/3447 |
| Date of application | 20-07-2024 | Title of the Trade/Organization/Firm/ Agency/ Industry/ services etc | VISHWAKRUPA HOSPITALITY PRIVATE LIMITED |
| Name of the Proprietor/Partner/Representative | VATTIKUTI NAGESWARA RAO | Nature of the Business/Trade | Permanent |
| H.No. and Location of the Trade/Organization/Firm/Agency/ Industry/ services etc | PLOT NO.61,PLOT NO.61, SURVEY NO. 57, 58 AND 59 PART, RUDHRA ALTIS, BACHUPALLY, TELANGANA - 500090 | Financial year | 2024-2025 |
| Trade Category (D&O, General Establishment or offices or shops/ Industrial Establishments / Temporary Trades) | General Establishment/Office/Shops | Category of the location(Single/Double/Multiple Lane) | Multiple Lane (Road width of more than 30 Feet) |
| Plinth Area of the Trade (in SFT) | 18000 | Trade License fee paid | Rs. 91000 |
| Validity upto | 31-03-2025 | Property Tax Assessment No | 1266127822 |

TERMS AND CONDITIONS:

1. If it is found at a later date that, the self-certification is not correct and the Trade License has been obtained on misrepresentation of facts, the License shall be revoked and the applicant is liable for the payment of one-time penalty of 25 times of actual fee along with difference of license fee if any.

2. The application for Renewal of Trade License along with License fee shall be made before (30) days prior to the expiry of Trade License period i.e, before end of the February, along with self-certification, otherwise penalty shall be levied 25% on Trade License fee till June of the year and from 1st of July of the year a penalty of 50% of Trade License fee shall be levied till the person running the Trade obtain the Trade Renewal Certificate.

3. This License is not Transferable.
4. The License should be exhibited in a conspicuous place where the Trade is being carried and it must available to the Municipal Inspecting Authorities.
5. Safety measures should be taken to avoid the fire accidents, first aid equipment box should be provided. This Municipality/Corporation is not liable and responsible for fire accidents and damages of any occurred to the premises/employees of the Trade for which the License is granted.
6. The License holder should be abided to the Solid Waste Management Rules 2016 strictly. The waste generated in the premises, should not throw in the drain or on the road. Source segregation of Waste generated into Wet, Dry and Hazardous waste shall be done in Green, Blue and Red coloured Bins with Lid shall be maintained in the premises and the waste should be handover to the Municipal vehicles/Collection system as arranged duly paying the monthly User Charges for collection of Solid Waste as notified by the ULB.
7. As per the orders issued under Plastic Management Rules, 2016 Manufacturing, Selling and usage of plastic carry Bags are strictly prohibited and punishable with the fines recommended by the Government from time to time.
8. No child labour should be engaged.

e-Signature of authorized Officer

Print Back

Copyright ©2024 CDMA

అక్రమార్కులు ట్రేడ్ లైసెన్స్‌కి దరఖాస్తు చేసుకున్న రసీదు..

- మొదటి పేజి తరువాయి

మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఖజానాకు అడ్డంకిగా మారుతున్నారు.. అనుమతులకు నిర్మాణాలకు పొంతన లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్న అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు.. మరోవైపు తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా కింది స్థాయి నుండి పైస్థాయి వరకు ముడుపులు వాటాలు వెళుండటంతో, ఉన్నతాధికారుల చర్యలు కూడా ఉండటం లేదని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. యువతను పెడదారి పట్టించే పబ్ కల్చర్‌ను ప్రోత్సహించడానికి అవినీతి అధికారులు ఒక్కటై.. అక్రమార్కులకు సహకరించేందుకు సమాయత్తం అవ్వడంపై ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు..

## తక్షణమే చర్యలు చేపట్టాలి:ఆకుల సతీష్..

సరైన అనుమతులు లేకుండా,పబ్ ప్రారంభించడంపై తక్షణమే బిల్డింగును, పబ్‌ను సీజ్ చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. మత్తు పదార్థాలు డ్రగ్‌కి నిలయమైన పబ్ కల్చర్ కుత్బుల్లాపూర్(బాచుపల్లి)కి రావడంపై చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ మేనేజర్‌కి ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ,సర్వే నెంబర్ 57, ప్లాట్ నెంబర్ 61/P, బాచుపల్లి మెయిన్ రోడ్డులో హెచ్ఎండిఏ (019474/MED/R1/U6/HMDA/23012019) 5 G+5 , రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేయడమే కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడుతూ..! బిల్డింగ్‌కి "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందకుండానే రెస్టారెంట్ మరియు పబ్ నిర్మాణం చేపడుతున్నారని ఉన్నారు.. నిబంధనలకు ప్రకారం అనుమతులు పొందకుండా,పబ్ ప్రారంభించి నడిపిస్తున్నారు. ఏదైతే రెసిడెన్షియల్ భవనంలో నివాసానికి మాత్రమే హెచ్ఎండిఏ అనుమతులు పొందిన ప్లాన్ ప్రకారమే నిర్మించాలి.. కానీ అలా నిర్మించకుండా కమర్షియల్ అవసరం కోసం అక్రమంగా నిర్మించడమే కాకుండా, ఎన్ఓసి పొందకుండానే బిల్డింగులు కమర్షియల్ వ్యాపారానికి లీజుకి ఇవ్వడం..! అదేవిధంగా బార్ అండ్ రెస్టారెంట్ మరియు పబ్ ఏర్పాటు చేయాలంటే కమర్షియల్ బిల్డింగ్ ప్లాన్ మరియు చుట్టుపక్కల స్కూల్ మందిరాల దూరం, బ్లూ ప్రింట్, బిల్డింగ్ ఎన్వోసీ అన్ని సర్టిఫికెట్లు ఉంటే మాత్రమే పబ్‌కి అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.. ఈ విధంగా రెసిడెన్షియల్ అనుమతితో కమర్షియల్ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. సదరు బిల్డింగును తక్షణమే సీజ్ చేయాలని, అదేవిధంగా హెచ్ఎండిఏ అనుమతులను నిబంధనకు విరుద్ధంగా నిర్మించి ఎన్ఓసి పొందకుండా ప్రారంభించి, వ్యాపారం నిర్వహిస్తున్నారు. కాబట్టి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. సమాజం చెడు మార్గంలో పట్టించే పబ్ కల్చర్ వల్ల గ్రామీణ వాతావరణం కలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ లో దీని ఏర్పాటు వల్ల చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్‌కి బానిసలయ్యే అవకాశం ఉందని ఆకుల సతీష్ వివరించారు.. సామాజిక బాధ్యతతో వ్యవహరించాల్సిన కొందరు ప్రజాప్రతినిధులు అనుమతులు లేని ఈ పబ్ ప్రారంభించడం బాధాకరం. ఈ విధంగా సమాజాన్ని పెడదారి పట్టించే రెసిడెన్షియల్ భవన నిర్మాణంలో కమర్షియల్ వ్యాపార కార్యక్రమాలపై తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్-1 విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించకండి

హైదరాబాద్ పెన్ పవర్:"విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాను... ఆందోళన విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని కోరుతున్నాను... మోసగాళ్ళ మాటలు విని మోసపోవద్దు. అలాగే పోలీసులు కూడా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించవద్దని కోరుతున్నాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ అకాడమీలో పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... తరుచూ పరీక్షలు వాయిదా వేయడం వల్ల విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. అభ్యర్థులు గతంలో పరీక్షల కోసం ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్ల చుట్టూ, లైబ్రరీల చుట్టూ తిరిగే వారన్నారు. కానీ వాయిదాలు వేయడం వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు తాము సమయానికి నోటిఫికేషన్ ఇచ్చి, ఉద్యోగాలు ఇస్తున్నామని, కాబట్టి కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని నిరుద్యోగులకు సూచించారు. నోటిఫికేషన్ ఇచ్చాక నిబంధనలు మార్చితే కోర్టులు కొట్టి వేస్తాయన్నారు. జీవో 55 ప్రకారం వెళితే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నష్టం జరిగేదన్నారు. ఉద్యోగాల భర్తీపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో నిరుద్యోగులను వీళ్లు ఎప్పుడైనా కలిశారా? అశోక్ నగర్ వచ్చి మాట్లాడారా? ప్రగతి భవన్‌కు పిలిపించుకున్నారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పరీక్షల నిర్వహణ విధానాన్ని హైకోర్టు సమర్థించిందన్నారు.

# అక్టోబర్ నెలాఖరులో ఇందిరమ్మ ఇళ్లు

- మొదటి పేజి తరువాయి

పేదలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు.దశాబ్దాల కొద్ది మూసీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు పొంగులేటి. మూసీ బెడ్ లో నివసించే వారికి మంచి జీవితం ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. దీన్ని కూడా ప్రతిపక్షాలు వక్రీకరిస్తున్నారని తెలిపారు. గత పదేళ్లలో వాళ్ళు చేయలేని పనులు తాము చేస్తుంటే... బీఆర్ఎస్ చిల్లర వేషాలు వేస్తుందని విమర్శించారు.పెయిడ్ ఆర్టిస్టులను తీసుకొచ్చి యూట్యూబ్ ల ద్వారా దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు పొంగులేటి. మూసీలో ఉన్నవారికి అన్ని వసతులతో ఇళ్లు, జీవనోపాధి కల్పిస్తున్నామని చెప్పారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మూసీలో ఉండే పిల్లలను వారికి నచ్చిన స్కూల్స్ లో అడ్మిషన్ ఇప్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే వాటాను తెచ్చుకోవడంలో విఫలమైందన్నారు పొంగులేటి.


# రాంచీలో రాహుల్ గాంధీతో భట్టి విక్రమార్క సమావేశం

- మొదటి పేజి తరువాయి

మకాం వేశారు. ఈ రోజు రాంచీకి కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వచ్చారు. రాహుల్ గాంధీకి భట్టివిక్రమార్క శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్, ఝార్ఖండ్ ముక్తి మోర్చా, ఆర్జేడీ కలిసి ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. ఇప్పటికే పార్టీల మధ్య పొత్తు కుదిరింది. 81 అసెంబ్లీ స్థానాలకు గాను 70 చోట్ల జేఎంఎం, కాంగ్రెస్ పోటీ చేయనున్నాయి. మిగిలిన 11 స్థానాల్లో ఆర్జేడీ, వామపక్షాలతో చర్చలు జరుగుతున్నాయి. ఝార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. అదే నెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# జనవరిలో రైతు భరోసా....

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇంతకాలం ఎప్పుడెప్పుడా.. అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా'పై కీలక ప్రకటన చేసింది. అతి త్వరలోనే రైతు భరోసా అందిస్తామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిసి?తుంది. తాజాగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీని ఈ నెలలోపు పూర్తి చేస్తామని అన్నారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీ కాని వారు 4 లక్షల మంది ఉన్నారని, వారికి కొన్ని సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ మొత్తం జమకాలేదని అన్నారు. ఈ సమస్యలను పూర్తి చేసిన తరువాత రూ.2 లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీని విడతల వారీగా చేస్తామని అన్నారు. అయితే రైతు భరోసా ఎప్పుడు ఇచ్చే అవకాశం ఉందంటే?తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో 'రైతు బంధు' పథకాన్ని తీసుకొచ్చింది.వ్యవసాయ రైతులకు పెట్టుబడి సాయం కింద పంట వేసుకునే ప్రారంభంలోనే అందించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున అందించాలని నిర్ణయించి.. ప్రతీ ఏడాది రెండు విడుదలుగా అందించింది. అంటే ఎకరాకు ఏడాదికి




రూ. 10వేలు అందించింది. అయితే గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు రైతు బంధును రూ. 10 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతామని ప్రకటించారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ ఎస్ ప్రవేశపెట్టిన రైతుబంధును అలాగే అందించింది. ఈ పథకంను ప్రక్షాళన చేయాలని, సాగులేని భూములకు కూడా రైతు బంధు అందుతుందని, అనర్హులను ఏరివేసి అర్హులైన నిజమైన రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామని పేర్కొన్నారు. అయితే ఇందు కోసం గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించి రైతు అభిప్రాయాలు సేకరించారు. ఇంతలో రైతు రుణమాఫీ చేయడంతో రైతు బంధును చెల్లించలేదు. రైతులు, ప్రతిపక్షాల నుంచి రైతు భరోసా నిధులపై ఒత్తిడి పెరిగింది. ఈ తరుణంలో అతి త్వరలోనే రైతు భరోసా అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. అయితే రైతు భరోసా పాత వారికే ఇస్తారా? లేదా 5 ఎకరాల్లోపు ఇస్తారా?అనే చర్చ సాగుతోంది. ఎందుకంటే గతంలో సాగులేని భూములకు కూడా రైతు బంధును పొందారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రక్షాళన చేసి అర్హులైన వారికి రైతు భరోసా అందిస్తామని అంటున్నారు.రైతు భరోసాను ఏడాదికి రూ. 15,000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో సగం రూ.7,500 ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం వరికోతలు ప్రారంభం అయ్యాయి. జనవరిలో మళ్లీ పంట వేసేందుకు రైతులు సిద్ధం కానున్నారు. అయితే అప్పుడే రైతు భరోసా నిధులు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. వాస్తవానికి గత పెట్టుబడి సమయంలోనే రూ.7,500 ఇవ్వాల్సి ఉంది. అప్పుడు రుణమాఫీ చేయడంతో ఆ తరువాత ఒకేసారి రూ.15వేలు అందిస్తారన్న ప్రచారం సాగింది. కానీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటనతో రూ.7,500 చెల్లించే అవకాశం ఉంది.

# గ్రూప్ వన్ వాయిదా... ఆందోళనలు దేనికి...

## పరీక్షా పే చర్చతో లాభం ఎవరికి.. నష్టం ఎవరికి

**హైదరాబాద్ పెన్ పవర్:**పరీక్షల చుట్టూ జరుగుతున్న రచ్చను ఒక్కొక్కటిగా ఇప్పుడు డీకోడ్ చేద్దాం. గ్రూప్ 2 వాయిదా వేయాలన్నారు. వాయిదా వేసేశారు. మొన్నటికి మొన్న డీఎస్సీ వాయిదా వేయాలన్నారు. చివరి దాకా ప్రయత్నాలు జరిగాయి. ఒత్తిడి పెంచారు. ఆందోళనలు చేశారు. కానీ ప్రభుత్వమే చాలా సీరియస్ గా తీసుకుని ఎగ్జామ్స్ కండక్ట్ చేసింది. టైంకు రిజల్ట్ ఇచ్చింది. నియామకపత్రాలు కూడా ఇచ్చేశారు. కొత్త టీచర్లు అప్పుడే డ్యూటీలు ఎక్కేశారు. పిల్లలకు పాఠాలు చెబుతున్నారు కూడా. ఆ పది వేల మంది కళ్లల్లో, వారి ఇళ్లల్లో, కుటుంబాల్లో ఆనందం అంతా ఇంతా కాదు.నిజానికి ఇదే డీఎస్సీ వాయిదా పడి ఉంటే అసలు ఎప్పుడు జరుగుతుందో చెప్పలేని పరిస్థితి ఉండేది. వీరంతా అలా నిరుద్యోగులుగానే ఉండిపోవాల్సి వచ్చేది. ఎందుకంటే ప్రతి పరీక్షకు ఏదో ఒక అడ్డంకి ఉంటూనే ఉంటుంది. కోర్టు కేసులు, చిక్కులు, రిజర్వేషన్లు, ప్రశ్నాపత్రాలు, కీ, ఇలాంటివెన్నో. అన్నీ అధిగమించినా ఏదో ఒకటి కొత్తగా తెరపైకి వస్తూనే ఉంటుంది. కానీ వీటన్నిటికంటే ముఖ్యం.. గత పదేళ్లుగా ఉద్యోగాలకు నోచుకోని వారిని ఇంకా నిరీక్షించేలా చేయడం ముమ్మాటికీ తప్పుడు నిర్ణయమే అవుతుంది. అందుకే రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించింది. వరుసగా ఎగ్జామ్స్ పెడుతూ వెళ్తున్నారు. ఎంత ఒత్తిడి వచ్చినా, అడ్డంకులు వచ్చినా డీఎస్సీ నిర్వహించింది అందుకే.ఇటీవలే గ్రూప్ 2 విషయాన్ని చూద్దాం. ఆగస్టులో జరగాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు రీ షెడ్యూల్ చేశారు. అందులోనూ కొన్ని టెక్నికల్ సమస్యలు వచ్చాయి. సరే ప్రభుత్వం కూడా వాటిని నిర్ధారణ చేసుకుని వాయిదా వేసింది. వాయిదా వేయాలంటే ఎంతో కొంత సహేతుక కారణాలు ఉండాలి కదా. అందుకే రీ షెడ్యూల్ అయింది. కానీ పరీక్షలన్నిటికీ ఇలాంటివేవో అడ్డంకులు వస్తూనే ఉన్నాయి. కొందరి కోసం మెజార్టీ ఉద్యోగార్థులను ఇబ్బంది పెట్టడం కూడా సరికాదన్న అభిప్రాయాలు నిరుద్యోగుల్లో వ్యక్తమవుతోంది.ఇప్పుడు గ్రూప్ 1 విషయానికొద్దాం. అసలు తెలంగాణ సాధించుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాలు. అవి నెరవేరలేదన్న ఉద్దేశంతోనే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ కు పట్టం కట్టారు. రేవంత్ ప్రభుత్వం వస్తూనే.. 90 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు ఇచ్చింది. ఎందుకంటే పదేళ్ల నిరుద్యోగం తెలంగాణలో ఎలా పోగు పడిందో చూశారు. అందుకే వారి బాధలు అర్థం చేసుకుని ఖాళీలను గుర్తించడం, వెంటనే పరీక్షలు పెట్టడం చకచకా జరుపుతోంది. తెలంగాణ ఏర్పడ్డాక ఇప్పటి వరకు గ్రూప్ 1 నిర్వహించలేదు. ఇంతకంటే ఘోరం ఉంటుందా? గత ప్రభుత్వ హయాంలో లీకులు, రద్దు, వాయిదాల పర్వంతో అడుగు ముందుకు పడలేదు. ఇప్పుడు కాస్తో కూస్తో.. అడుగు పడి గ్రూప్ 1 ప్రిలిమ్స్ సక్సెస్ ఫుల్ గా నిర్వహించారు. ఇక మెయిన్స్ పరీక్ష అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు జరగాల్సి ఉంది. ఇప్పటికే హాల్ టిక్కెట్లు ఇష్యూ చేశారు. అభ్యర్థులు డౌన్ లోడ్ కూడా చేసుకున్నారు. కట్ చేస్తే అశోక్ నగర్ లో సీన్ ఇదీ.కొందరు గ్రూప్ 1 అభ్యర్థులు కేటీఆర్ దగ్గరికి వెళ్లారు. సీన్ లోకి కేటీఆర్ ఎంట్రీ ఇచ్చారు. తెలంగాణ భవన్ కు వారిని



పిలిపించుకున్నారు. కష్టాలున్న వారంతా తెలంగాణ భవన్ వస్తున్నారని చెప్పుకొచ్చారు. జీవో 29 వల్ల పరీక్ష మళ్లీ రద్దయితే ఇబ్బంది వస్తుందని నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చారంటున్నారు. రిజర్వేషన్ల విషయంలో సరైన రూల్స్ పాటించకపోవడంతోనే అంతా ఆందోళనకు దిగుతున్నారని మెయిన్స్ పరీక్షలకు నాలుగు రోజుల ముందు

చెప్పడమే అసలు ట్విస్ట్.ఇప్పుడు లోపభూయిష్ట విధానాల గురించి మాట్లాడుతున్న కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్ 1 ఎగ్జామ్ ఎంత గజిబిజి గందరగోళం అయిందో గుర్తు తెచ్చుకుంటే మంచిదని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. అసలు నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్ కు లేదంటున్నారు. నాటి ఖూఖూఅ తొలిసారిగా 2022 ఏప్రిల్‌లో గూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ తర్వాత అదే సంవత్సరం అక్టోబర్‌లో ప్రిలిమ్స్ ఎక్జామ్స్ నిర్వహించి మెయిన్ పరీక్షలకు 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. అయితే క్వశ్చన్ పేపర్ లీకేజీతో ఆ పరీక్షను కమిషన్ రద్దు చేసింది. ఆ తర్వాత గతేడాది జూన్ 11న రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా నిర్వహణ ప్రక్రియలో చాలా లోపాలు జరిగాయి. దీంతో కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడం, ఆ పరీక్షను కోర్టు రద్దు చేయడం జరిగిపోయాయి. తాజాగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం కమిషన్‌ను ప్రక్షాళన చేయడంతో పాటు కొత్తగా 63 పోస్టులను జత చేసి భర్తీకి ఆమోదం తెలిపింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కొత్తగా 563 గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంత తతంగం జరిగింది. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ సక్సెస్ ఫుల్ గా జరిగింది కూడా. కోర్టు కేసులు కూడా తొలగిపోయి. మరో 2 రోజుల్లో అంటే అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ పరీక్షలు జరగనుందనగా ఇప్పుడు పరీక్షాపే రచ్చ జరుగుతోంది.వాయిదాలు లేకుండా, కేసులు లేకుండా, లీకులు లేకుండా ఎగ్జామ్స్ నిర్వహించొద్దని అనుకుంటున్నారా అని కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ ను ప్రశ్నిస్తున్న పరిస్థితి. బీఆర్ఎస్ నేతల కొలువులే పోయాయాని, ఇప్పుడు కొలువుల అవసరం ఏంటన్నదే బీఆర్ఎస్ విధానమా అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి క్వశ్చన్ చేస్తున్నారు. గులాబీలకు కొలువులు వచ్చే వరకు ఏ జాబులూ రాకుండా చూడడమే ఉద్దేశమా అని కౌంటర్ వేస్తున్నారు.

## పంజాగుట్టలో కారు పల్టీ

**హైదరాబాద్ పెన్ పవర్:**నగరంలోని పంజాగుట్టలో జరిగిన రోడ్డు ప్రమాదంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. శనివారం ఉదయం ఓ కారు పంజాగుట్ట వద్ద బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో కారులోని వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

పంజాగుట్ట ప్రజాభవన్ పక్కన ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈరోజు ఉదయం ఓ కారు పంజాగుట్ట వైపునకు వస్తుండగా అనుకోని ప్రమాదం జరిగింది. కారులో ఉన్న వ్యక్తి అతివేగంతో కారును నడిపించాడు. ఈ క్రమంలో పంజాగుట్ట వద్దకు రాగానే కారు అదుపుతప్పింది. మితిమీరిన వేగంతో వాహనం దూసుకురావడంతో అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కారు వచ్చిన వేగానికి చుట్టుపక్కల వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా కారు పల్టీలు కొట్టడంతో వాహనదారులు అవాక్కయ్యారు. వెంటనే చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని కారులో ఇరుక్కున్న యువకులను బయటకు తీశారు. చికిత్స నిమిత్తం వారిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఉదయమే ఈ ప్రమాదం జరగడంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు ట్రాఫిక్కు క్లియర్ చేసి.. ప్రమాదానికి గురైన కారు అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాదానికి గురైన కారు ఎవరది.. వారు ఎక్కడి నుంచి వస్తున్నారు... మందు సేవించి వాహనం నడుపుతున్నారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. కారులో ప్రయాణిస్తున్న వారి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా.. అతివేగంగా కారు నడపడంపై ఇటు పోలీసులు.. అటు వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## చెన్నై మెట్రోలో డ్రైవర్ లేకుండా నడిచే రైళ్లు!.. మరి ఎలా నడుస్తాయి



**హైదరాబాద్ పెన్ పవర్:**చెన్నై మెట్రో రికార్డు సృష్టించబోతోంది. త్వరలో డ్రైవర్ లెస్ ట్రైన్లు చెన్నై మెట్రోలో పట్టాలెక్కనున్నాయి. ఇందులో భాగంగా 36 డ్రైవర్ లెస్ ట్రైన్లు చెన్నైకి చేరనున్నాయి. ఫ్రెంచ్ రైళ్ల తయారీ దారు సంస్థ అల్ స్టన్ ఈ ట్రైన్లు తయారు చేస్తుంది. ఈ రైళ్లను మెట్రోపోలిస్ అని పిలుస్తారు. ఈ ట్రైన్లు రెండేసి బోగీలను కలిగి ఉంటాయి. చెన్నైలోని పూనమల్లి బైపాస్ నుంచి లైట్ హౌజ్ వరకు మొత్తం 26 కిలోమీటర్లు క్యారిడార్ లో ఈ రైళ్లను నడుపనున్నాయి.

ఈ ట్రైన్లు ఆటోమేటిక్ ట్రైన్ ఆపరేషన్ సిస్టమ్ తో నడుస్తాయని తయారీ సంస్థ ఆల్ స్టన్ ప్రతినిధులు చెబుతున్నారు. ఇది పూర్తి డ్రైవర్ లేకుండా నడిచే రైలు.. అందుకు అనుగుణంగా టెక్నాలజీని వినియోగించినట్లు తెలిపారు.

**డ్రైవర్ లేకుండా ఎలా నడుస్తుందంటే...**

ఈ రైల్లు కచ్చితంగా డ్రైవర్ లేకుండా నడిచే రైళ్లు.. అయితే పూర్తి మానవ ప్రమేయం లేకుండా నడిచేవి కావు. వీటిని కంట్రోల్ సెంటర్ నుంచి ఆపరేట్ చేస్తారు. ఇది కంట్రోల్ సెంటర్ లోని ఆపరేటర్ల పర్యవేక్షణలో నడుస్తుంది. ప్రయాణికులతో ఆపరేటర్ మాట్లడటానికి , ఆదేశాలు జారీ చేయడానికి మెట్రో ఇంటర్ కామ్ సిస్టమ్ లను వినియోగిస్తారు.

# పఠాన్ చెరువులో పట్టాలెక్కేది ఎలా

**హైదరాబాద్, అక్టోబరు 19, పెన్ పవర్:**గూడెం మహిపాల్ రెడ్డి పార్టీని వీడటంతో బీఆర్ఎస్ క్యాడర్ అంతా ఆయనతో పాటు హస్తం గూటికి చేరిపోతారనుకున్నారంతా. గూడెం కూడా అదే భావించారు. కానీ అలా జరగలేదు. బొల్లారం, తెల్లాపూర్, అమీన్ పూర్ మూడు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పాలకపక్షమే ఉంది. ఇందులో అమీన్ పూర్ మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి ను వీడి గూడెం మహిపాల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఇక బొల్లారం మున్సిపల్ ఛైర్మన్ కొలను రోజా, తెల్లాపూర్ మున్సిపల్ ఛైర్మన్ లలితా సోమిరెడ్డి బీఆర్ఎస్ లోనే ఉన్నారు. ఇక ఉఊఓఆ పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కూడా గూడెంతో వెళ్ళబోమంటూ బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నారు. దీంతో గూడెం కొంతమంది కార్యకర్తలతోనే కారు దిగి కాంగ్రెస్ లో చేరిపోవాల్సి వచ్చిందిబీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఒక్కతాటిపై నడిపిన గూడెం బాధ్యతలు ఇప్పుడు ఎవరికి ఇస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. పార్టీలో




సీనియర్లుగా ఉన్న కొలన్ బాల్ రెడ్డి, సోమిరెడ్డి, ఆదర్శ్ రెడ్డి, మెట్టుకుమార్ యాదవ్ లు నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం మాజీమంత్రి హరీశ్ రావును కలుస్తూ తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ వీడిన తెల్లారే పటాన్ చెరులోని ఆదర్శ్ రెడ్డి ఇంట్లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు హరీశ్ రావు. లీడర్లు, క్యాడర్ లో మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. అప్పటినుంచి మెట్టు కుమార్ యాదవ్, ఆదర్శ్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సోమిరెడ్డి వారి ప్రయత్నాలను ముమ్మరం చేశారు.ఎవరికి వారు తమ సీనియారిటీని, అర్హతలను వివరిస్తూ నియోజకవర్గ ఇంఛార్జి బాధ్యతలు దక్కించుకోవాలని చూస్తున్నారు. తన సామాజికవర్గ ప్రజలు ఎక్కువగా ఉన్న పటాన్ చెరులో తనకు బాధ్యతలు అప్పగిస్తే పార్టీని తిరుగులేని శక్తిగా మార్చుతానని అంటున్నారు మెట్టు కుమార్ యాదవ్. అలాగే మిగిలిన నేతలూ తమకున్న అడ్వాంటేజీలను అధిష్టానం పెద్దలకు వివరిస్తూ ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. మరి హరీశ్ రావు ఆశీస్సులు ఎవరికి ఉంటాయో.. పటాన్ చెరు పగ్గాలు ఎవరికి అప్పగిస్తారో వేచి చూడాల్సిందే.

# మరాఠీ ఎన్నికల్లో రెండు శివసేనలు, ఎన్సీపీలు పోటీ

**ముంబై, అక్టోబరు 19, పెన్ పవర్:** భారత రాజకీయాల్లో ఏదైనా సాధ్యమేనని మహారాష్ట్ర రాజకీయాలు నిరూపిస్తున్నాయి. అక్కడ మహాయుతి కూటమి, మహా వికాస్ అఘాడి కూటమి ఎన్నికల్లో తలపడుతున్నాయి. మహా యుతి కూటమికి బీజేపీ నేతృత్వం వహిస్తూండగా.. ఎన్సీపీ, శివసేన భాగస్వాములు. మహా వికాస్ ఆఘాడిలో ఎన్సీపీ, శివసేన భాగస్వాములే. కాకపోతే పాత యజమానులు ఈ పార్టీలకు కొత్త ఓనర్లు. ఓటర్లకు ఈ సారి ఈ గందరగోళం తప్పదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి మొత్తం 48 స్థానాల్లో 30 లోక్ సభ సీట్లను కైవసం చేసుకుంది. మహారాష్ట్రలో రాజకీయం భిన్నంగా ఉంది. రెండు కూటములు .. ప్రతి కూటమిలో మూడు రాజకీయ పార్టీలున్నాయి. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే 13 సీట్లు గెలుచుకుంది. బీజేపీ అనుకున్నని స్థానాల్లో గెలవలేకపోయింది. తొమ్మిది సీట్లలో గెలిచింది. తర్వాత ఉద్దవ్ థాకరే శివసేన పార్టీ 9 సీట్లలో గెలిచింది. శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ 8, ముఖ్యమంత్రిగా ఉన్న శివసేన షిండే పార్టీ 7 చోట్ల గెలిచింది. ఒక్క చోట ఎన్సీపీ అజిత్ పవార్ పార్టీ గెలిచింది. మహారాష్ట్రలో ఎలాంటి పరిస్థితి ఉందంటే.. ఏ పార్టీకి కనీసం 30 శాతం ఓట్లు తెచ్చుకునే పరిస్థితి లేదు. లోక్ సభ ఎన్నికల సరళిని చూస్తే భారతీయ జనతా పార్టీకి 9 లోక్ సభ సీట్లే వచ్చినా ఆ పార్టీకి ఇరవై ఆరు శాతం వరకూ ఓట్లు వచ్చాయి. దీనికి కారణం ఎక్కువ సీట్లలో పోటీ చేయడం. అదే అత్యధిక సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీకి వచ్చి న ఓట్లు పదహారు శాతమే. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలుగా ఉన్న శివసేన ఉద్దవ్ థాకరే, ఎన్సీపీ శరద్ పవార్ పార్టీలకు కలిపి ఇరవై ఏడు శాతం ఓట్లు వచ్చాయి. ఇలా అన్ని పార్టీలు ఓట్లు చీల్చుకున్నాయి. అదే సమయంలో మజ్లిస్ కూడా మహారాష్ట్రలో బలంగానే ఉంది. మహారాష్ట్రలో బీజేపీ, కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలు మినహా ఇతర చోట్ల.. రెండు శివసేన పార్టీలు, రెండు ఎన్సీపీ పార్టీలు బరిలో ఉంటాయి. వాటికి వేర్వేరు గుర్తులు అయినప్పటికీ క్యాడర్,ఓటర్లు అంతా ఆ పార్టీకి చెందిన వారే. పార్లమెంట్ ఎన్నికల్లో అసలు పార్టీలను చేతుల్లోకి తీసుకున్న నేతలకు ఇబ్బంది ఎదురయింది. షిండే శివసేన పార్టీ తనదేనని నిరూపించేందుకు కాస్త సీట్లు తెచ్చుకున్నారు కానీ అజిత్ పవార్ మాత్రం ఎన్సీపీ తనదేనని నిరూపించుకోలేక పోయారు. ఒక్క చోటే గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇవ్వబోయే తీర్పు.. ఆయా రాజకీయ పార్టీల భవిష్యత్ ను కూడా తేల్చేస్తాయి. అజిత్ పవార్ తన పార్టీకి మెరుగైన సీట్లు తెట్టిపెట్టలేకపోతే మళ్లీ పార్టీని విలీనం చేసుకోవాల్సిందే. మరోసారి అధికారంలోకి షిండే రాలేకపోతే అందరూ శివసేనలోకే వెళ్లిపోతారు. అందుకే ఈ ఎన్నికలు రాజకీయ పార్టీల ఉనికి కూడా కీలకమే

# గ్రూప్ 1 అభ్యర్థులపై పోలీసుల లాఠీఛార్జ్ కు నిరసన

- రోడ్డుపై బైఠాయించిన కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్
- నిరుద్యోగులపై కాంగ్రెస్ సర్కార్ దమనకాండను ఖండించిన కేంద్ర మంత్రి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరిన సంజయ్
- గంటకుపైగా నడిరోడ్డుపైనే కొనసాగుతున్న బైఠాయింపు.
- ఒకవైపు నిరుద్యోగుల బాధలు వింటూ.. వినతులు స్వీకరిస్తున్న కేంద్ర మంత్రి
- మరోవైపు గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం జరిగేంతవరకు కదిలేది లేదంటున్న సంజయ్
- భారీ ఎత్తున తరలివస్తున్న నిరుద్యోగులు
- భారీగా మోహరించిన పోలీసులు.
- అటు పోలీసులు. ఇటు నిరుద్యోగుల మోహరింపుతో ఉద్రిక్తంగా మారిన అశోక్ నగర్ చౌరస్తా,




**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలనానికి తెరలేచింది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లకు అడ్డంకిగా ఉన్న 29 జీవోను ఎత్తేయాలని శాంతియుతంగా హైదరాబాద్ అశోక్ నగర్ లో ఆందోళన చేస్తున్న గ్రూప్ 1 అభ్యర్థులపై గత మూడు రోజులుగా పోలీసులు వరుసగా ఝుళిపిస్తున్న లాఠీఛార్జ్ కు నిరసగా సాక్షాత్తు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అశోక్ నగర్ చౌరస్తాకు వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ దమనకాండను తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగులతో కలిసి ఏకంగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కేంద్ర మంత్రికి నిరసనగా వేలాది మంది నిరుద్యోగులు, గ్రూప్ 1 అభ్యర్థులు తరలివచ్చారు. బండి సంజయ్ తో కలిసి రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్ డౌన్, 29 జీవోను రద్దు చేయాలి. గ్రూప్ 1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలి అంటూ నినాదాలు చేశారు. రోడ్డపై బైఠాయించినంత సేపు వ్యూ వాంట్ జస్టిస్ అంటూ నినదిస్తూనే ఉన్నారు.

మరోవైపు కేంద్ర మంత్రి రోడ్డు బైఠాయించిన విషయం తెలుసుకున్న బీజేపీ యువ మోర్చా, మహిళా మోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు సైతం అక్కడికి తరలివచ్చి సంజయ్ కు సంఘీభావం తెలుపుతూ రోడ్డుపై బైఠాయించారు. కేంద్ర మంత్రికి మద్దతుగా భారీగా తరలివస్తున్న నిరుద్యోగులను కట్టడి చేసేందుకు పోలీసులు నానా తంటాలు పడ్డారు. అశోక్ నగర్ చుట్టుపక్కల వున్న హాస్టళ్ల వద్ద పోలీసులు పహారా కాస్తూ. నిరుద్యోగులను బయటకు రాకుండా అడ్డుకునేందుకు యత్నించారు. ముళ్లకంచెలు, బారికేడ్లు పెట్టి అనేక నిర్బంధాలకు గురిచేశారు. అయినప్పటికీ వాటన్నింటినీ తప్పించుకుని వేలాది మంది నిరుద్యోగులు అశోక్ నగర్ చౌరస్తాకు తరలివచ్చారు. బండి సంజయ్ తో కలిసి బైఠాయించారు. వ్యూ వాంట్ జస్టిస్. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్. బండి సంజయ్ జిందాబాద్ అంటూ నినదించారు. దీంతో అశోక్ నగర్ చౌరస్తా వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

మరోవైపు పోలీసులు భారీగా తరలివచ్చి అక్కడ మోహరించారు. ఒకవైపు వేలాదిగా తరలివచ్చిన నినదిస్తున్న నిరుద్యోగులు, మరోవైపు పోలీసుల మోహరింపుతో అశోక్ నగర్ చౌరస్తా వద్ద పూర్తిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్డుపై బైఠాయింయిన కేంద్ర మంత్రిని కలిసేందుకు నిరుద్యోగులు క్యూ కట్టారు. పోలీసులు తమపై అన్యాయంగా లాఠీలు ఝుళిపించి గంటల తరబడి నిర్బంధించారని వాపోయారు. జీవోనెం.29 రద్దు చేసేవరకు తమకు అండగా నిలవాలని కోరారు. నిరుద్యోగుల విషయంలో నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలకులు చేసిన అన్యాయాన్ని ఏకరవు పెడుతూ వినతి పత్రాలు అందిస్తున్నారు.

ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు కేంద్ర మంత్రి వద్దకు వచ్చి అక్కడి నుండి వెళ్లిపోవాలని అభ్యర్థిస్తున్నారు. గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేసేంతవరకు ఇక్కడి నుండి కదిలేది లేదని ససేమిరా అంటున్న బండి సంజయ్ రోడ్డుపైనే బైఠాయించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితుల మధ్య బండి సంజయ్ వేలాది మంది నిరుద్యోగులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసనను కొనసాగిస్తుండటం విశేషం.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

**పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**

**హైదరాబాద్ పెన్ పవర్:**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు



కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారుఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్ లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.


# మా పార్టీని అందరూ ముస్లిం పార్టీ అనుకుంటారు... కానీ..!: ఒమర్ అబ్దుల్లా

- నేషనల్ కాన్ఫరెన్స్ ముస్లింల పార్టీ కాదన్న ఒమర్ అబ్దుల్లా
- జమ్మూకశ్మీర్ కు చెందిన ప్రజలందరికీ సేవ చేస్తుందని వ్యాఖ్య
- హిందూ నేతను డిప్యూటీ సీఎం చేశామన్న ఒమర్

**హైదరాబాద్ పెన్ పవర్:**తమ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ ను అందరూ ముస్లిం పార్టీ అనుకుంటారని... అది నిజం కాదని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. జమ్ము ప్రాంతానికి చెందిన హిందూ నేతను (సురీందర్ కుమార్ చౌదరి) తాము డిప్యూటీ సీఎం చేశామని చెప్పారు. నేషనల్ కాన్ఫరెన్స్ కేవలం కశ్మీర్ కు చెందిన పార్టీ అనే ఆరోపణలను ఆయన ఖండించారు. తమ పార్టీ జమ్మూకశ్మీర్ కు చెందిన ప్రజలందరికీ సేవ చేస్తుందని చెప్పారు. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ అభ్యర్థులను జమ్ము ప్రజలు ఎక్కువగా ఎన్నుకోకపోవడంతో... ఆ ప్రాంతాన్ని తమ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల తర్వాత ప్రచారం చేశారని... కానీ, తాము జమ్ముకు చెందని హిందువును డిప్యూటీ సీఎం చేశామని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లను గెలుచుకోగా, కాంగ్రెస్ పార్టీ 6 స్థానాల్లో గెలుపొందింది. ఈ రెండు పార్టీలు ఇండియా కూటమిగా పోటీ చేశాయి. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత... ఒమర్ అబ్దుల్లా తొలి సీఎంగా బాధ్యతలను స్వీకరించారు.

# దేశ ఐక్యతను స్టాలిన్, ఉదయనిధి నాశనం చేస్తున్నారు: నారాయణన్ తిరుపతి

- టీఎన్ గవర్నర్ రవి 'ద్రవిడ' అనే పదాన్ని పలకలేదని స్టాలిన్ విమర్శ
- గవర్నర్ ను తొలగించాలని డిమాండ్
- దేశాన్ని విడదీయాలని 50 ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారని నారాయణన్ మండిపాటు



**హైదరాబాద్ పెన్ పవర్:**తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, ఆయన కుమారుడు, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ పై ఆ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు నారాయణన్ తిరుపతి తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ ఐక్యతను వీరిద్దరూ నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. వీరంతా (డీఎంకే) దేశాన్ని కులం, మతం, ప్రాంతం ఆధారంగా విభజించాలని 50 ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రగీతంలోని 'ద్రవిడ' అనే పదాన్ని రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి పలకకుండా దాటవేశారని స్టాలిన్ ఆరోపించారు. జాతీయగీతంలోనూ ద్రవిడ అనే పదాన్ని పలకకుండా ఉండే దమ్ము గవర్నర్ కు ఉందా? అని ప్రశ్నించారు. గవర్నర్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే స్టాలిన్ పై నారయణన్ విమర్శలు గుప్పించారు.

# నెహ్రూబజార్ గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన లోకేష్




**హైదరాబాద్ పెన్ పవర్:** నెహ్రూ బజార్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలను రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేష్... కొద్దిసేపు వారితో సరదాగా గడిపారు. ఎబిసిడి లు, రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమాధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరాతీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేష్ ఫోటో దిగారు.

**గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ**

అంతకుముందు నెహ్రూ బజార్ ప్రాంతీయ గ్రంథాలయాన్ని మంత్రి లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో
పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.

# ఘరాన దొంగ అరెస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం లో తాళం వేసి ఉన్న ఇండ్ల లో దొంగతనాలకు పాల్పడుతున్న పాత అంతర జిల్లా నేరస్తుడు మండెల నాగ భాస్కరరావు ను నరసాపురం పోలీసులు అరెస్ట్ చేసి రూ 1.42 లక్షలు విలువ చేసే 71.47 గ్రా బంగారం ను స్వాదీనం చేసుకున్నారు. నరసాపురం డి ఎస్ పి మురళి కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం డా అంబెడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కు చెందిన మండెల నాగ భాస్కరరావు (38) అక్టోబర్ 1 వ తేదీన పట్టణంలోని పిల్లిపేట లో 108 లో నర్సు గా పనిచేస్తున్న ఉమా మహేశ్వరీ డ్యూటీ కి వెళ్లిన సమయంలో ఇంటి తాళం పగలగొట్టి నగదు దొంగ్లించుకు పోయాడు బాధితురాలు ఫిర్యాదు తో విచారణ చెపట్టిన పోలీసులు దొంగతనం చేసిన పాత నేరస్తుడు భాస్కరావు ను అరెస్ట్ చేసి రూ 1,42,940 విలువ చేసే 71.47 గ్రా బంగారం ను స్వాదీనం చేసుకున్నాం అన్నారు. నేరస్తుడు పై ఒక్క నరసాపురం పోలీస్ సబ్ డివిజన్ లోనే 15 కేసులు ఉన్నాయని తెలిపారు. ఇతనితో పాటు నేరం చేసిన మరో నేరస్తుడు పరారీ లో ఉన్నాడని త్వరలోనే అతన్ని అరెస్ట్ చేస్తామని డిఎస్పి తెలిపారు

# గ్రూప్ 1అభ్యర్థులపై లాఠీ చార్జ్ ను ఖండించిన హరీష్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేటలో క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. హరీశ్ రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువత పై కాంగ్రెస్ ప్రభుత్వ వికృత దాడీని ఖండిస్తున్నాం. భారత రాజ్యాంగం ఆధారంగా నడుస్తాం. రిజర్వేషన్లు అమ లు అవుతాయి.రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ల అమలుకు లో రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు. కేసీఆర్ హయంలో జి ఓ 55 అమలు చేశాం. ఈ ప్రభుత్వం జీవో 29 తెచ్చారు. ఈ జీవో వల్ల ఎస్ సి, ఎస్టి, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతోంది. 29 జీవో తో పై తరగతుల మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రాహుల్ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతారు. వారి ప్రభుత్వం ఆ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు. ఏ రాజ్యాంగం భగవద్గీత అని రేవంత్ చెబుతున్నారో, ఆ రాజ్యాంగాన్ని ఎందుకు అమలు చేయడం లేదు. టాప్ మార్కులు వచ్చినా రిజర్వేషన్లకు అప్లయ్ చేయడం వల్ల నష్టం. ఓపెన్ లో వచ్చిన వాటిని రిజర్వేషన్లకు కన్సిడర్ చేయొద్దు. దళితులకు, బిసిలకు, బలహీన వర్గాలకు అన్యాయం చేయడమే మీ పాలసినా, దళిత వర్గానికి చెందిన బట్టి విక్రమార్క కూడా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కాంగ్రెస్ లో ఉన్న దళిత, బలహీన, మైనార్టీ వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు సిఎం రేవంత్



రెడ్డిని నిలదీయాలి.యూపిపి ఎస్ సి లో కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయి. కానీ టీపీ పీఎస్ సి లో అందుకు అమలు కాదు. రాజ్యాంగ స్ఫూర్తికి, రిజర్వేషన్ల స్ఫూర్తికి కాంగ్రెస్ తూట్లు పొడుస్తున్నది. ఓపెన్ లో బలహీన వర్గాలకు ప్రవేశం లేకుండా చేస్తున్నది. హక్కులు కాపాడాలని పిల్లలు రోడ్ల మీదకు వస్తె ఉక్కుపాదం తో అణచి వేస్తున్నారు. విద్యార్థుల ఆర్తనాదాలతో అశోక్ నగర్ అల్లడుతోంది. టెర్రరిస్టుల తో, సంఘ విద్రోహ శక్తులతో వ్యవహరించినట్లు వ్యవహరిస్తున్నారు. రేవంత్ రెడ్డి ఎందుకు అంత కఠినంగా, కర్కశంగా విద్యార్థులతో ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.
రాహుల్ గాంధీ ఎందుకు పట్టించుకోరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో మాటలు చెప్పి పిల్లలను రోడ్డు మీదకు తెచ్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో అనేక హామీలు ఇచ్చారు. ఒక్కటైనా అమలు చేశారా ? ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు నింపుతామన్నారు. నింపారా? కనీసం రెండు లక్షల ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ అయినా ఇచ్చారా. కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ ప్రక్రియ ను పూర్తి చేసిన వాటికి కాగితాలు ఇవ్వడం తప్ప రేవంత్ చేసింది ఏమీ లేదు.ఓట్లు వచ్చినప్పుడు కాదు, రేవంత్ రెడ్డికి దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా ఇప్పుడు అశోక్ నగర్ కు వెళ్ళాలి. పోలీస్ బలగాలు, లాటి చార్జీలు, ఇనుప కంచెలతో విద్యార్థుల్ని అణచి వెద్దా మనుకుంటే మరింత ఉధృతం అవుద్ది.
విద్యార్థులకు నిరుద్యోగుల గొంతుక అవుతానన్న కోదండరాం ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదు. కోదండరాం కు ఎమ్మెల్సీ పదవి రాగానే గొంతు మూగపోయిందా ? కోదండరాం, రియజ్, ఆకునూరి మురళీ, నవీన్ లాంటి వాళ్ళు ఉద్యోగాలు పొందారు. తప్ప విద్యార్థులకు దగా మిగిలింది.
పదవులు పొందిన వారంతా అశోక్ నగర్ కు రావాలి.ఈ వానాకాలం రైతులకు బంధు ఇవ్వరట. ఇప్పుడే తెలుస్తున్నది. రేవంత్ రెడ్డి చెంపలేసుకుని రైతులకు క్షమాపలు చెప్పాలి. లక్షా 50 వెలతో మూసి సుందరీ కరణ అని చెప్పే రేవంత్ కు రైతులకు 15 వేలు ఇవ్వడానికి చేతులు రావడం లేదు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు వానాకాలం రైతు బంధు ఇవ్వాల్సిందే మేం ఊరుకోమని అన్నారు.

# హైదరాబాద్ కలెక్టరేట్ లో గోషామహల్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ కార్యక్రమం..

**అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..**

**హైదరాబాద్ పెన్ పవర్:** గోశా మహల్ లబ్ధిదారులకు మేడ్చల్ జిల్లా రాంపల్లి లో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ పారదర్శకంగా కేటాయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గోషా మహల్ నియోజకవర్గంలో 144 మందికి డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు జరుగుతుంది. ఏ ఏ ఇంట్లో ఇళ్లు సంక్షన్ అయిందో కంప్యూటర్ ద్వారా ఎంపిక చేయబడింది. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మీకు శు భాకాంక్షలు. దీపావళి కి మరింత ఉత్సాహంగా జరుపుకోవాలి. మీకు కేటాయించిన రాంపల్లి లో డ్రైనేజీ, తాగు నీరు,విద్యుత్ ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాం. మీరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఒక రూపాయి లేకుండా డబుల్ బెడ్రూం కేటాయించారు. పిల్లి గుడిసెల్లో ఒక యూనియన్ గా ఏర్పడి మంచి వసతులు కల్పించుకున్నారు. మీరు కూడా యూనిటీ గా ఉండి ఏర్పాటు చేసిన వసతులు కాపాడుకోవాలి. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్లు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసుకున్నాం. మూసి పునర్జీవనంపై పై అనేక అభాండాలు వేస్తున్నారు అక్కడున్న పేదవారిని అక్కడే వదిలేస్తారా. మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసింది మీరు కాద. ఇప్పుడు వారికి డబుల్ బెడ్రూం లు కేటాయించి మెప్మా ద ్వారా వారికి ఉపాధి అవకాశాలు
,పిల్లలకు చదువులు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుంటే ఓర్వలేకపోతున్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు గళ్ళల పైసలతో ఇచ్చాం. కానీ గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ బకాయిలు చేశారు. రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేసే విధంగా ప్రభుత్వం ఇబ్బందులు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తుంటే రాజకీయం చేస్తున్నారు. మీరు బాధ్యత గల ప్రతిపక్షం అయితే నిర్మాణాత్మక సలహాలు ఇవ్వండి. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన ఎలా చేయాలో ప్రతిపక్షాలకు ఎలా గౌరవం ఇవ్వాలో తెలుసు.
డబుల్ బెడ్రూం లు పొందిన వారికి శు భాకాంక్షలు.

# ముసుగు దొంగను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

**-మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు**

**హైదరాబాద్ పెన్ పవర్:** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఒక వ్యక్తి ముఖానికి మాస్క్ కట్టుకొని కత్తితో మినీ ఎటిఎం నడుపుతున్న మహిళ ఇంట్లోకి చొరబడి కత్తితో బెదిరించాడని ఈ ముసుగు దొంగను ఎవరైనా గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు అన్నారు. ఈ ముసుగు దొంగకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సీసీ కెమెరాలలో లభించాయని సిఐ తెలిపారు . ఇతడిని ఎవరైనా గుర్తుపట్టినట్టయితే మంథని సిఐ 8712656 528, మంథని ఎస్సై 8712656529 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.

# కేటీఆర్.. హరీశ్ రావు కు కౌంటర్ ఇచ్చిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ పెన్ పవర్:**మూసీ ప్రక్షాళన పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ చేస్తున్నారన్న కేటీఆర్, హరీశ్ రావు వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గతంలో రియల్ ఎస్టేట్ పేరుతో హైదరాబాద్ చుట్టూ కేటీఆర్ ప్లాట్లు అమ్ముకున్నారని అన్నారు. అప్పుడు ప్లాట్లు అమ్ముకోవడం వల్లే ఇప్పుడు రియల్ ఎస్టేట్ అని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. తెలంగాణ పునర్జీవనం అని మాట్లాడిన హరీశ్ రావు. అది ఎక్కడ చేశారో చూపించాలని ప్రశ్నించారు.

# సూర్యనారాయణ రెడ్డి సేవలను అధిష్టానం గుర్తిస్తుందా1992 నుండి టిడిపి బలోపేతానికి కృషి

**ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న నేతగా గుర్తింపు**
**రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్ట్ వరించేనా**

**హైదరాబాద్ పెన్ పవర్:**బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోటగా భావిస్తుంటారు. దశాబ్దాల కాలం నుండి బద్వేల్ నియోజకవర్గం లో వైఎస్ కుటుంబానికి విడదీయరాని బంధం ఏర్పడింది. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తూ 1992 నుండి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి హయాం నుండి వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీ కోసం పని చేసేవారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ విజయంతో అధికారంలోకి రావడంతో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరింత జోష్ తో ముందుకు వెళుతుంది. తమ నేత బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు. సూర్యనారాయణ రెడ్డి కి నామినేట్ పోస్ట్ తప్పకుండా వస్తుందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆశలు పెట్టుకున్నారు. ఒకానొక సందర్భంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ పదవి వస్తుందని సోషల్ మీడియా వేదికగా పలు కథనాలు సైతం వచ్చాయి. కానీ ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కొన్ని నామినేట్ పోస్టులు భర్తీ చేశారు. కానీ కొన్ని జాబితాలు విడుదలయ్యాయి. ఆ జాబితాలో సూర్యనారాయణ రెడ్డి పేరు లేకపోవడంతో ఆయన అనుచర వర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. 1992 నుండి 2024 వరకు తెలుగుదేశం పార్టీ జెండాను మోసిన నాయకుడు మంచూరు. సూర్యనారాయణ రెడ్డి అని అలాంటి నాయకునికి పార్టీ గుర్తించి సూర్యనారాయణ రెడ్డి కి చంద్రబాబు నాయుడు నామినేట్ పోస్ట్ ఇవ్వాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోరుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం కు తెలుగుదేశం పార్టీ టికెట్ అధిష్టానం ఇచ్చి ఉంటే బద్వేల్ లో తెలుగుదేశం పార్టీవిజయం సాధించే వారమని తెలుగుదేశం పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కోసం కృషిచేసిన తమ నాయకుడు సూర్యనారాయణ రెడ్డికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తించి నామినేట్ పోస్ట్ ఇవ్వాలని జోరుగా సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విజ్ఞప్తులను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకొని సూర్యనారాయణ రెడ్డికి అధిష్టానం నామినేట్ పోస్ట్ ఇస్తుందా లేక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కానీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కానీ ఇస్తుందా లేక హ్యాండ్ ఇస్తుందా అని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది.


## పలు సీసీ రోడ్లు ,సైడ్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే డా. జి.వివేక్ వెంకటస్వామి



**మందమర్రి పెన్ పవర్::** మందమరి లోని సెవెన్ హిల్స్ స్కూల్ నుండి కృష్ణ ఫంక్షన్ హాల్ మీదుగా 78.లక్షల నిధులతో సీసీ రోడ్డు భూమిపూజ చేసారుమందమర్రి - 61.20 లక్షలు సీసీ డ్రైన్లు భూమి పూజ చేసారుమందమరి లోని భాగ్యనగర్ కాలనీలో 30.50 లక్షల సెప్టిక్ ట్యాంక్ పైప్‌లైన్ భూమి పూజ చేసారుమేదరి బస్తీ ఢ ఇందిరానగర్ 10.80.లక్షల సీసీ రోడ్డు భూమి పూజ చేసారుమార్కెట్ ఏరియా వద్ద 6.90 లక్షల అఅ డ్రైన్ సిటీ కేబుల్ లైన్ భూమి పూజ చేసారువిద్యానగర్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏరియాలో 7.50.లక్షల సీసీ రోడ్డు భూమి పూజ చేసారు

# భారీ వర్షానికి నేలకొరిగిన వరి పంట

- దిక్కుతోచని స్థితిలో రైతన్నలు



**హైదరాబాద్ పెన్ పవర్:**మండలం నది తీర గ్రామాలైన మేళిగనూరు, నదీచాగీ,కుంబళనూరు,క్యాంప్,గుడికంబాలి మురళి వల్లూరు గ్రామాలలో తుఫాన్ కారణంగా రాత్రి కురిసిన భారీ వర్షానికి వరి పంట నేలకొరిగిన పంటలకు అపార హాని జరిగింది,నదిచాగీ గ్రామంలో దాదాపు వరి పంట వేసిన ప్రతి రైతు పొలాల్లో 70శాతం పంట వర్షానికి పడి అపార నష్టం మిగిల్చింది రైతులు తమ భాదను చెప్పుకున్నారు,కేవలం 20-25రోజుల్లో కోతకు వచ్చే పంట ఇంతలా దెబ్బ తినడంతో దిగుబడి భాగిగా తగ్గి తీరని నష్టాన్ని మిగిల్చాయి అని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం ఇంతటితో ఆగకుండా కొనసాగితే రైతులు ఎకరానికి 40వేల రూపాయిల పెట్టుబడి రాక అప్పులపాలు అవ్వొచ్చనే ఆందోళన చెందుతున్నారు,ప్రభుత్వం రైతుల అవస్థలను గమనించి వెంటనే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు జంబనగౌడ,యంకరెడ్డి,రాము, లింగనగౌడ,ఇస్సు,చాకలి సతిష, బసవ కోరారు.

# నైపుణ్య శిక్షణతో ఉపాధి గ్యారంటీ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**హైదరాబాద్ పెన్ పవర్:** జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు నైపుణ్య శిక్షణతో గ్యారంటీ ఉపాధి అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ తో కలిసి పెద్దపల్లి ఐటిఐ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.టి.సి కేంద్రాలకు టీ వర్క్స్ అందించే సహకారం, ఏ.టి.సి కోర్సుల ద్వారా మార్కెట్ లో యువత కు అందే ఉపాధి అవకాశాల వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీ వర్క్స్ సీఈఓ జోగేందర్ అందించారు. పెద్దపల్లి ఐటిఐ పరిశీలనలో ఏ.టి.సి కేంద్రాలలో ఎన్ని సీట్లు ఇప్పటివరకు భర్తీ అయ్యాయో వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం మొదటి దశలోనే 2 ఏ.టి.సి కేంద్రాలను మంజూరు చేసిందని, ఇందులో గల 6 కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 30 లోబో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ.టి.సి కోర్సుల ద్వారా యువతకు అందే నైపుణ్యంతో మార్కెట్లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏ.టి.సి కేంద్రాలలో వివిధ కోర్సులకు సంబంధించి వచ్చిన సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ రెగ్యులర్ కోర్సుల విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఐటిఐ భవనం రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తరగతి గదులలో లీకేజీలు ఉంటే వెంటనే వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

### ఇకపై అన్ని కేసులు ప్రత్యక్ష ప్రసారం..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పటివరకూ రాజ్యాంగ ధర్మాసనం సీజేఐ విచారణలను మాత్రమే సుప్రీంకోర్టు లైవ్ టెలికాస్ట్ చేసింది. త్వరలో అన్ని రోజు వారీ కేసులను సర్వోన్నత న్యాయస్థానం ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. న్యాయ ప్రక్రియలో మరింత పారదర్శకత తీసుకు రావాలనే లక్ష్యంతో చొరవ తీసుకున్నామని సీజేఐ డీవై చంద్రచూడ్ అన్నారు.

## రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదు...డి ఎస్ ఎఫ్, ఆధ్వర్యంలో ధర్నా

**హైదరాబాద్ పెన్ పవర్:** పట్టణంలో డి ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ డివిజన్ కార్యదర్శి నవీన్ వినీల్ మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, ఎంతోమంది పేద విద్యార్థులు కళాశాలలో ఫీజులు కట్టుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. అలాగే డిగ్రీ పూర్తయిన విద్యార్థులు బీఈడీ పూర్తయిన విద్యార్థులు ఈజీ పూర్తయిన విద్యార్థులు కళాశాలలో సర్టిఫికెట్లు తీసుకోవాలంటే ఫీజు కళాశాలలో కడితేనే ఇస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడింది... కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డి ఎస్ ఎఫ్,విద్యార్థి సంఘం గా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము... అలాగే ఈ రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుంటే......?? రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులనంత ఏకం చేసుకుని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు డి ఎస్ ఎఫ్, విద్యార్థి సంఘంగా ముందుండి కార్యక్రమాలు నిర్వహిస్తామని అవసరమైతే కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించేందుకు సిద్ధమవుతామని మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు రాజ్ కుమార్ విక్రమ్ సోమశేఖర్ అరుణ్ విక్రమ్ పాల్గొనడం జరిగింది.

## బద్వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జోరుగా అక్రమ రిజిస్ట్రేషన్లు

### ఇప్పటికే ఐదుసార్లు ఏసీబీ దాడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది మొదటినుంచి ఈ కార్యాలయం అవినీతికి నిలయంగా మారింది ఇప్పటికే ఐదుసార్లు ఏసీబీ అధికారులు దాడులు చేసి లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు పలువురుపై కేసులు నమోదు చేశారు గత ఐదు సంవత్సరాల కాలంలో ఈ కార్యాలయం మరింత అవినీతిమయంగా మారింది నకిలీ పత్రాలతో బద్వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పలు రిజిస్ట్రేషన్లు జరిగాయి ఇలా జరగడంతోనే నకిలీ పత్రాలు పుట్టుకొస్తున్నాయి వీటికి అడ్డుకట్ట పడకపోవడంతో అడపా దడప నకిలీ పత్రాల తయారీ ముఠా కార్యకలాపాలు సాగిస్తుంది బద్వేలు కేంద్రంగా పెద్ద ఎత్తున నకిలీ పత్రాల తయారీ జరుగుతుంది వీటిని కట్టడి చేయడంలో పోలీస్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ అధికారులు ఎలాంటి చర్యలు చూసుకోవడం లేదు వీరితో పాటు ఎలాంటి అనుమతులు లేని ప్రభుత్వ స్థలాలకు సైతం ఏపీ డి సి ఎల్ అధికారులు విద్యుత్తు సర్వీసులు అక్రమంగా ఇస్తున్నారు ఇదో దందా సాగుతుంది

## బద్వేల్ లో మైనర్ బాలికపై దారుణం



**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేల్ గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ కంపినీ కి సమీపాన అటవీ ప్రాంతానికి దగ్గరలో మైనర్ బాలిక ఒంటిపై మంటలతో కేకలు వేయడంతో స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, స్థానికుల సహాయంతో బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి బాలికను తరలింపు...అయితే బాలిక ఆత్మహత్య ప్రయత్నమా లేక మరెవరైనా పెట్రోల్ పోసి నిప్పు అంటించారా అన్నది తెలియాల్సి ఉంది.....బాలిక దస్తగిరమ్మ బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది..బద్వేల్ పట్టణ సిద్ధవటం రోడ్డు రామాంజనేయ నగర్లో దస్తగిరమ్మ కుటుంబం జీవిస్తుంది....ఈ ఘటన లో అదేవీదికి చెందిన విగ్నేష్ అనే యువకుడి పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు బాలిక తల్లిదండ్రులు..విగ్నేష్ కు గతంలో ప్రేమ వివాహం జరిగి భార్య గర్భవతి అని తెలుస్తుంది..విగ్నేష్ కోసం కేసు నమోదు చేసి పోలీస్ గాలిస్తున్నారు.....

## పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 1098 కు ఫోన్ చేయాలి

**-చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన సదస్సు**

**హైదరాబాద్ పెన్ పవర్:**పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 1098 కు ఫోన్ చేయాలని పెద్దపల్లి చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రేనుకుంట్ల సతీష్ అన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్-1098 పై అవగాహన సదస్సు గురువారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ ఢ ఎంపీపీఎస్ స్కూల్ లో నిర్వహించారు. పిల్లలకు బాల్య వివాహాలు వ్యవస్థ రద్దు అయ్యిందని, అలా చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటయ్యాన్నారు. పిల్లలను పనిలో పెట్టుకొని పనులు చేయించితే బాల కార్మికుల చట్టం ప్రకారం శిక్ష పడుతుందని అన్నారు. బడి బయట పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, పోక్స్ చట్టం, అనాధ పిల్లల గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న ఈ 1098 కి ఫోన్ చేయాలనీ పిల్లలకు చెప్పడం జరిగింది.పిల్లలు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని కోరారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 24 గంటలు పని చేయడం జరుగుతుందని, ఈ చైల్డ్ హెల్ప్ లైన్-1098 కి కాల్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెచ్ఎం వసుందర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారతీయ సినిమాపై చిరంజీవి చెరగని ముద్ర.. గిన్నిస్ వరల్డ్ రికార్డు పేజీలో మెగాస్టార్‌పై ప్రత్యేక కథనం!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవల మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతీయ సినిమాపై చిరంజీవి చెరగని ముద్ర వేశారంటూ గిన్నిస్ వరల్డ్ రికార్డు అధికారిక పేజీలో మెగాస్టార్‌పై ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నటుడిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ పొందారు. చిరంజీవి తన అద్భుతమైన సినీ కెరీర్‌లో 143 సినిమాలు, 537 పాటల్లో విభిన్న నృత్యాలతో ఆకట్టుకున్నారని ప్రశంసించడం జరిగింది.'మెగాస్టార్' అని పిలువబడే ఈ నటుడు తనదైన అసాధారణమైన ప్రతిభతో 46 ఏళ్లకు పైగా సినీ కెరీర్‌ను ఆస్వాదిస్తున్నారు. సినిమాలపై చిరంజీవి ప్రభావం ఆయనను భారతీయ సినిమాకు ఒక చిహ్నంగా మార్చిందని కథనంలో పేర్కొన్నారు.

### కెరీర్ హైలైట్స్

1977లో పునాదిరాళ్లు, ప్రాణం ఖరీదు చిత్రాలతో చిరంజీవి సినీ ప్రయాణం మొదలైంది. ఆయన తన ఆన్-స్క్రీన్ చరిష్మా, కామిక్ టైమింగ్, డ్యాన్స్‌పై కమాండ్‌తో ప్రేక్షకులను అలరించారు. దాంతో చిరుకు స్టార్‌డమ్ ఏర్పడి, ఏకంగా 'మెగాస్టార్' అనే బిరుదును సంపాదించిపెట్టింది. ఆయన రెండు తెలుగు రాష్ట్రాలకు ఇష్టమైన వ్యక్తి అయ్యారు. కోట్లాది మంది అభిమానులకు అన్నయ్య అయ్యారు.చిరంజీవి నటనా నైపుణ్యం మూడు నంది అవార్డులు, ఉత్తమ నటుడిగా ఏడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు తెచ్చిపెట్టింది. అలాగే 1988లో రుద్రవీణ చిత్రానికి గాను నర్గీస్ దత్ అవార్డుతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు చిరును వరించాయి. 2007లో భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్ అందుకున్నారు. అలాగే 2024లో రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ ఆయన కీర్తికిరీటంలో చేరింది.

### దాతృత్వం, సామాజిక సేవ

చిరంజీవి సినిమా రంగానికే పరిమితం కాలేదు. సామాజిక సేవలోనూ ముందున్నారు. 1998లో రక్తం, నేత్రదానంపై దృష్టి సారించి చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ (సీసీటీ)ని స్థాపించారు. ట్రస్ట్ 1 మిలియన్ యూనిట్ల రక్తాన్ని సేకరించి అత్యవసర పరిస్థితుల్లో ఎందరినో ఆదుకుంది. అలాగే 10,000 కార్నియల్ ట్రాన్స్‌ప్లాంట్‌లను సులభతరం చేయడంలో కీలకపాత్ర పోషించింది. 2004 సునామీ, వివిధ తుఫానులతో సహా ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా చిరంజీవి విరాళాలు ఇవ్వడం, సహాయ చర్యలలో ముందున్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఆయన మానవతాదృక్పథం మరోసారి బయటపడింది. 2020లో తెలుగు చిత్ర పరిశ్రమలో 15,000 మందికి పైగా రోజువారీ వేతన కార్మికులకు మద్దతుగా, వారికి నెలల తరబడి అవసరమైన నిత్యావసర సామాగ్రిని అందించడానికి ఏకంగా కరోనా క్రైసిస్ ఛారిటీ (సీసీసీ)ని ప్రారంభించారు. 2021లో కరోనా మహమ్మారి విజృంభణతో విలవిల్లాడిన బాధితులకు సహాయం చేయడానికి తెలుగు రాష్ట్రాలలో 42 ఆక్సిజన్ బ్యాంకులను కూడా ఏర్పాటు చేశారు. బాలకార్మిక నిర్మూలన, హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన, పోలియో వ్యాక్సినేషన్ కోసం చిరంజీవి చేసిన ప్రచారాలు సమాజ శ్రేయస్సు పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని తెలియజేస్తాయి. సినిమా, దాతృత్వం, ప్రజాసేవకు చిరంజీవి చేసిన అసమానమైన సహకారాలు భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ తన కథనంలో రాసుకొచ్చింది.

# 3 కోట్ల విలువైన బంగారంతో మణప్పురం గోల్డ్ లోన్ మేనేజర్ జంప్ !




**హైదరాబాద్ పెన్ పవర్:** వికారాబాద్ పట్టణంలో భారీ చోరీ జరిగింది. మణప్పురం గోల్డ్ లోన్ ఆఫీస్‌లో ఉన్న బంగారాన్ని మేనేజర్ విశాల్ ఎత్తుకెళ్లిన ఘటన కలకలం రేపింది. మణప్పురం గోల్డ్ లోన్ ఆఫీస్‌లో 3 కోట్ల 25 లక్షల రూపాయల విలువైన బంగారంతో మేనేజర్ ఉడాయించాడు. ఈ విషయం తెలిసి కస్టమర్లు తీవ్ర ఆందోళన చెందారు. వికారాబాద్ మణప్పురం గోల్డ్ కార్యాలయం దగ్గరకు కస్టమర్లు పెద్ద ఎత్తున చేరుకున్నారు. బ్రాంచ్‌కు చేరుకొని మేనేజర్ ఎక్కడికెళ్లాడో చెప్పాలని మణప్పురం సిబ్బందిని కస్టమర్‌లు నిలదీశారు. దాదాపు మూడు కేజీల బంగారం ఎత్తుకెళ్లాడని సిబ్బంది చెప్పారు. ఈ ఘటనతో

బాధితులు లబోదిబోమంటున్నారు.వడ్డీ తక్కువ అని జనం మణప్పురం, ముత్తూట్ ఫిన్ కార్ప్, ముత్తూట్ మినీ, ఐఐఎఫ్ఎల్ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో గోల్డ్ లోన్లు తీసుకునేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక్కో బ్రాంచ్‌లో రోజూ 20 తులాలకు పైగా బంగారం తాకట్టు పెడుతున్నారు. గతంలో ఇది 10 తులాల కన్నా తక్కువే ఉండేది. అన్ని కంపెనీలకు కలిపి హైదరాబాద్‌లో వెయ్యికి పైగా బ్రాంచ్‌లు ఉన్నాయి.

ఈ లెక్కన రోజుకు 20 వేల తులాల బంగారాన్ని జనం తాకట్టు పెడుతున్నారు. అంటే 200 కిలోల బంగారం అనమాట. పైసాపైసా కూడబెట్టుకొని కొనుక్కున్న బంగారమే కష్టకాలంలో అక్కరకు వస్తుంది. కొందరైతే పరిస్థితులు అనుకూలించక పుస్తెల తాడును కూడా తాకట్టు పెడుతుంటారు. అలాంటి బంగారాన్ని వికారాబాద్ మణప్పురం బ్రాంచ్ మేనేజర్ గద్దలా తన్నుకుపోవడంతో కస్టమర్లు అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు.